కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 39, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 40, కాకరకాయ 23, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 45, క్యారెట్ 45, గోబిపువ్వు 20, దొండకాయ 18, చిక్కుడు కాయ 45, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 43, ఆలుగడ్డ 23, కీర 20, దోసకాయ 15, సొరకాయ 15, పొట్లకాయ 15, కంద 35, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 4-5, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



కృష్ణస్వామిముదిరాజ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాసాని వీరేశ్, బాలానగర్ ముదిరాజ్ సంఘం నాయకులు

బహుజనుల వీరుడు కృష్ణస్వామి ముదిరాజ్

బాలానగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బహుజనుల వీరుడు నగర తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ అని ముదిరాజ్ సంఘం నాయకులు కొనియాడారు. బాలానగర్ శోభనా బస్టాపు వద్ద కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్‌పల్లి నియోజక వర్గ ముదిరాజ్ సంఘం ఇన్‌చార్జి శ్రీనివాస్, పారిశ్రామిక వేత్త ప్రభాకర్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేందర్, సభ్యులు రాము, మహిళా అధ్యక్షురాలు స్వాతి, తులసి, రాము, సత్యనారాయణ, బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, రాజు, అశోక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

● కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కోరారు. బాలానగర్ డివిజన్ చరబండరాజు కాలనీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిత ఎన్‌జీవో సంస్థ వారు ఆర్వో ప్లాంట్‌ను బహూకరించారు. ఈ ప్లాంట్‌ను శనివారం సంస్థ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. విద్యార్థులను ప్రభావంతులైన పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉన్నదని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణ్‌జ్యోతి, మహిత సంస్థ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు సుజాతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం: కార్పొరేటర్ వెంకటేశ

హైదర్‌నగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): డివిజన్ అభివృద్ధే తన ప్రథమ ధ్యేయమని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఉషాముళ్లపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మచెరువు పెట్రోల్ బంక్‌వద్ద మ్యాన్‌హోల్స్ నుంచి వరదనీరు పొంగి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శనివారం సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్‌గౌడ్ మాట్లాడుతూ, ఎల్లమ్మచెరువు పక్క నుంచి 16 అడుగుల డ్రైన్ పైపులైను నిర్మాణ పనులు జరుగుతుండటంతో పైపలైను డ్యామేజ్ అయి సమస్య ఏర్పడిందన్నారు. ఇటాచి సాయంతో మరమ్మతులు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు. కాలనీలో ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ ప్రజలకు సూచించారు.

బబ్బుగూడలో కాంగ్రెస్ నేత రాఘవేంద్ర పర్యటన

అల్లాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్ బబ్బుగూడ బస్తీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ నేత గోపిశెట్టి రాఘవేంద్ర ప్రజలకు హామీనిచ్చారు. శనివారం ఆయన కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. బబ్బుగూడ నాలా పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. కాలనీలోని డ్రైనేజీ, వీధిదీపాలు, ఇతర సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చిస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్, బబ్బుగూడ అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి అంజి, ప్రసన్న సలీం, ఆనందరెడ్డి, కృష్ణా గౌడ్, రాజు, కాంగ్రెస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సాయి, అక్రమ్, సోను, సాత్విక్, సుందర్ పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో కృష్ణుల సందడి



ఇస్కాన్ టెంపుల్‌లో ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు



ఇస్కాన్ టెంపుల్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంకు భగవద్గీత పుస్తకాన్ని అందజేస్తున్న యాదవ సంఘం సభ్యులు



ఓల్డుబోయినపల్లిలో ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన



కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి రమేశ్‌కు భగవద్గీత అందజేస్తున్న యాదవ సంఘం సభ్యులు



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కూకట్‌పల్లి వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు వారి చిన్నారులను రాధాకృష్ణుల వేషధారణలో ముస్తాబు చేశారు. కూకట్‌పల్లిలోని ఇస్కాన్ ఆలయంలో మూల విరాట్ విగ్రహాలను అందంగా అలంకరించారు. కార్పొరేటర్ వెంకటేశ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే, బాలానగర్‌లోని శ్రీనందగోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సత్యంశ్రీరంగం, బండి రమేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోవర్ధనగిరి కొండపై రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వార్ల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ మహాస్వంగదాస్, ప్రభు, భారతి, అనిల్, ధీరజ్ యాదవ సంఘం నాయకులు నాగరాజు, మధు, రాము తదితరులు పాల్గొన్నారు.

- కూకట్‌పల్లి, బాలానగర్, హైదర్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి)



కృష్ణుడి వేషధారణలో చిన్నారి



రాధాకృష్ణుల వేషధారణలో..



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



గోపిక వేషధారణలో చిన్నారి



చిన్ని కృష్ణుడు..



ఇస్కాన్ టెంపుల్‌లో గోపికల వేషధారణలో..



స్వామివార్లకు కల్యాణం చేస్తున్న అర్చకులు



చిన్ని కృష్ణుడితో గోపికలు



కేపీహెచ్‌బీలో కల్యాణం తిలకించేందుకు హాజరైన భక్తులు

చిరు వ్యాపారులను ఇబ్బంది పెడితే ఊరుకోం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): చిరు వ్యాపారులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో శనివారం నాన్ వెజ్ మార్కెట్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిరు వ్యాపారులను హౌసింగ్‌బోర్డు అధికారులు ఇబ్బందులు పెడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వారిపై అధికారులు పెత్తనం చెలాయించడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పెద్దలు చిరు వ్యాపారులను బతకనివ్వరా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ హయాంలో చిరు వ్యాపారుల జోలికి వచ్చిన దాఖలాలు ఎప్పుడూ లేవని అన్నారు. అంతకు ముందు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావుతో కలిసి సందర్శించారు. శిథిలావస్థకు చేరిన ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణానికి ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. ఇక స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ వెనకాల ఉన్న నాలాను సందర్శించి, పనుల్లో పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వరదనీరు సాఫీగా పోయేందుకు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.



డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరుతున్న సాయికిరణ్ తదితరులు

ఎమ్మెల్యేను కలిసిన అంబేడ్కర్‌నగర్ వాసులు

బాలాజీనగర్ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని శనివారం దండు సాయికిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేశారు. రోడ్లపై డ్రైనేజీ నీరు నిల్వడంతో దుర్వాసన వెదజల్లుతోందని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ఏసీపీకి శుభాకాంక్షల వెల్లువ



ఏసీపీ నరేశ్‌రెడ్డిని సన్మానించి, పూలబొకే అందజేస్తున్న హెచ్‌ఏఎల్ కార్మిక సంఘం నాయకులు

బాలానగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో అందజేసే పోలీస్ మెడల్‌ను అందుకున్న బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్‌రెడ్డిని హెచ్‌ఏఎల్‌కు చెందిన కార్మిక నాయకులు, జర్నలిస్టు సంఘం నాయకులు శనివారం వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిశారు. జర్నలిస్టు సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేయగా.. హెచ్‌ఏఎల్ నాయకులు ఏసీపీని శాలువాతో సత్కరించి పూలబొకే అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు ఎర్ర యాకయ్య, నాగుల అంజిబాబు, నర్సింగ్‌రావు, రవికుమార్, ఐఎన్‌టీయూసీ కూకట్‌పల్లి అధ్యక్షుడు, కర్క నాగరాజు, హెచ్‌ఏడబ్ల్యూ యూనియన్ ఉపాధ్యక్షుడు కృష్ణ, జాయింట్ సెక్రెటరీలు వెంకటపతి, నాగార్జున, వెంకటేష్, అబ్దుల్ కుమార్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

హైదర్‌నగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పంచమికాలనీ హనుమాన్ నగర్ మధ్యలో డ్రైనేజీ పైపులైను పగిలి మురుగునీరు ఆల్విన్‌కాలనీ ప్రధాన రహదారిపై ప్రవహిస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాలతో గణేష్‌నేత శనివారం సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్యను డీజీఎం నాగప్రియ, ఏఈ ఝాన్సీకి వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో కొత్త పైపులైను వేసి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.

మట్టి తొలగింపు పనుల పరిశీలన

హైదర్‌నగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్‌లోని కిందికుంట చెరువు వద్ద భారీ వర్షాలకు రోడ్డుపైకి మట్టి కొట్టుకు వచ్చింది. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ, జీహెచ్‌ఎంసీ అధికారులు ఎక్స్ కవేటర్ సాయంతో మట్టిని తొలగించారు. శనివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. రోజు కురుస్తున్న వర్షాలకు మట్టి రోడ్డుపైకి రావడంతో వాహనదారుల ఇబ్బందిని గుర్తించి మట్టిని తొలగించినట్లు కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, వాటర్‌వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.

బోరబండ ఎంఎంటీఎస్ రైల్వే సమాచారం

అల్లాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా (వయా సికింద్రాబాద్) వైపునకు వెళ్లే రైల్వే సమాచారాన్ని అధికారులు శనివారం వెల్లడించారు. ++ గుర్తు కలిగినవి సోమవారం నుంచి శుక్రవారం వరకు, && గుర్తు కల్గినవి కొత్తగా, అంటే ఏప్రిల్ 20 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. రైలు రద్దు, సమయసూచికలో మార్పులకు స్టేషన్‌లో సంప్రదించాలని చెప్పారు.

లింగంపల్లి:
ఉదయం 05:57,06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12, మధ్యాహ్నం 12:01&&
సాయంత్రం 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++, రాత్రి 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++, అర్ధరాత్రి 00:17

ఫలక్‌నుమా:
ఉదయం 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36, రాత్రి 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు:
ఉదయం 07:20, 08:15, 10:05
సాయంత్రం 16:20++&&, 17:30, 19:10, రాత్రి 20:13, 29:25

మేడ్చల్‌కు: ఉదయం 10:26, సాయంత్రం 18:46

ఘట్‌కేసర్‌కు: సాయంత్రం 17:36

కళావతికి 'మనం ఫౌండేషన్ సేవారత్న' అవార్డు



కళావతికి అవార్డును అందజేస్తున్న నటుడు పృథ్వీరాజ్

ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లికి చెందిన సామాజిక సేవకురాలు, శ్రీమాతా సేవా సమితి సభ్యురాలు వనం కళావతి మనం ఫౌండేషన్ భారత్ సేవారత్న నేషనల్ అవార్డు - 2025కు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సిటీ కల్చరల్ హాల్‌లో ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ చేతుల మీదుగా కళావతి అవార్డు అందుకున్నారు. 20 సంవత్సరాలుగా ఆమె చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు చక్రవర్తి తెలిపారు.

20 నుంచి సీపీఐ మహాసభలు: ఉమామహేష్

గాజులరామారం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామంలోని మహారాజ గార్డెన్‌లో ఈ నెల 20 నుంచి 22 వరకు సీపీఐ మహాసభలు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశాలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వెయ్యి మంది వరకు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా హాజరవుతారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులు, మలిదశ ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్న వారు, జైలు శిక్ష అనుభవించిన వారు, కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటారని ఉమామహేష్ పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలు, భవిషత్తులో పార్టీ నిర్మాణం, పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు ఉమామహేష్ తెలిపారు.



రాజీవ్ రోటరీలో తొలగించాల్సిన నిర్మాణ వ్యర్థాలు



జేఎన్‌టీయూ చౌరస్తాలో సీసీ వేయాల్సిన ప్రదేశం ఇదే

వర్షాల వల్ల పనులు ఆపేశాం

రాజీవ్ రోటరీ కుదింపు పనులు పూర్తయ్యాయి. అక్కడి వ్యర్థాలను తొలగించేందుకు వాహనాలు అందుబాటులో లేవు. అక్కడ సీసీ కోసం రెండు, మూడు రోజుల్లో టెండర్ పిలుస్తున్నాం. ఇక జేఎన్‌టీయూ చౌరస్తాలో ప్యాచ్ వర్క్ కాకుండా కాంక్రీట్‌తో సీసీ వేస్తాం. అందుకోసం వేరే చోట సీసీ రోడ్డు వేసినప్పుడు దాన్ని కూడా పూర్తి చేస్తాం. వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల వాహనాలు, కార్మికుల కొరత వల్ల జాప్యం జరుగుతోంది. వర్షాలు తగ్గగానే అభివృద్ధి పనుల్లో వేగం పెంచి వీలైనంత త్వరలో పూర్తిచేసేందుకు కృషి చేస్తాం.

- ముడావత్ రంజిత్, ఇంజనీరింగ్ ఏఈ, మూసాపేట్ సర్కిల్

ఎక్కడి పనులు అక్కడే..!

● కేపీహెచ్‌బీలో ఆగిన రోడ్ల పనులు
● రాజీవ్ రోటరీ, జేఎన్‌టీయూ చౌరస్తాల్లో ట్రాఫిక్‌జామ్
● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో అభివృద్ధి కుంటు పడుతుంది. రాజీవ్ రోటరీ, జేఎన్‌టీయూ చౌరస్తాల్లో ఇంజనీరింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షం పేరు చెప్పి కొద్ది రోజులుగా అధికారులు పనులు నిలిపివేశారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఇంజనీరింగ్ పనులు ఇలాగేనా..?

అత్యంత రద్దీగా ఉండే జేఎన్‌టీయూ చౌరస్తాలో ఫ్రీ లెఫ్ట్ కోసం చేపట్టిన పనులు ఇంకా పూర్తి కాలేదు. రెండు నెలల క్రితం ఆఘమేఘాల మీద పనులు ప్రారంభించారు. శాఖల మధ్య సమన్వయం లేక నెలల తరబడి పనులు పెండింగ్‌లోనే ఉంటున్నాయి. రెండు వారాలుగా అక్కడ కేబుల్స్ టవర్ తొలగించిన చోట సీసీ వేయడంలో తాత్సారం చేస్తున్నారు. విద్యుత్, ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ శాఖల సమన్వయం లేక అక్కడ సీసీ ఎవరు వేయాలో అర్థం కాక అలాగే వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నెక్సస్ మాల్ ముందు రాజీవ్ రోటరీ తగ్గించి వాహనదారులు సులంభంగా యూటర్న్ తీసుకునేందుకు చేపట్టిన పనులు కూడా నత్త నడకన సాగుతున్నాయి. వర్షాల పేరిట సంబంధిత అధికారులు పనులు నిలిపివేసి వాహనదారులకు కొత్త కష్టాలు తెచ్చి పెడుతున్నారు. అక్కడ ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయలేదు. అధికారుల నిర్లక్ష్యంతో రాజీవ్ రోటరీ, జేఎన్‌టీయూ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ పెరిగి ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు స్పందించి పనుల్లో వేగం పెంచాలని వాహనదారులు కోరుతున్నారు.



ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో నవోదయ కాలనీ వాసులు

నవోదయ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

హైదర్‌నగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ నవోదయ కాలనీ వాసులు శనివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కాలనీలో ప్రధాన రహదారి పునరుద్ధరణ, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు పనులు పూర్తిచేయాలని వారు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నవోదయ కాలనీలో పర్యటించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు రాజిరెడ్డి, శర్మ, సిద్ధార్థ, గణేష్, మదన్, లక్ష్మణ్, భార్గవ్, శివశంకర్, వాసుదేవరావు, శ్రీనివాస్, సురేష్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎల్లమ్మచెరువు వద్ద వరద నీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నాం

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుని పరిష్కరిస్తున్నామని ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఉషాముళ్లపూడి ప్రధాన రహదారిలో ఎల్లమ్మచెరువు పెట్రోల్ బంక్‌వద్ద మ్యాన్‌హోల్స్ నుంచి వరదనీరు పొంగి ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఆయన శనివారం సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎల్లమ్మచెరువు పక్కనుంచి 16 అడుగుల డ్రైన్ పైపులైను నిర్మాణ పనులు జరుగుతుండటంతో పైపులైను డ్యామేజ్ అయి సమస్య ఏర్పడిందన్నారు. ఇటాచి సాయంతో మరమ్మతులు చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులు వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు, మాన్‌సూన్ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



రోడ్డుపై ఉన్న మట్టిని తొలగిస్తున్న సిబ్బంది

రోడ్డుపై పేరుకుపోయిన మట్టి తొలగింపు

హైదర్‌నగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డు కిందికుంట చెరువు వద్ద భారీ వర్షాలకు రోడ్డుమీద కొట్టుకొచ్చిన మట్టిని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సంస్థ, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాలకు రోడ్డు మీదకు మట్టి రావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవడంతో మట్టిని తొలగించామన్నారు. ఎక్కడ ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొన్నారు.

కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్‌కు నివాళి



కృష్ణస్వామి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాసాని వీరేశ్ తదితరులు

బాలానగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నగర తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ బహుజనుల వీరుడని ముదిరాజ్ సంఘం నాయకులు కొనియాడారు. బాలానగర్ శోభనా బస్టాపు వద్ద కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్‌పల్లి నియోజక వర్గ ముదిరాజ్ సంఘం ఇన్‌చార్జి శ్రీనివాస్, పారిశ్రామిక వేత్త ప్రభాకర్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేందర్, సభ్యులు రాము, మహిళా అధ్యక్షురాలు స్వాతి, తులసి, రాము, సత్యనారాయణ, బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, రాజు, అశోక్, తిరుపతి పాల్గొన్నారు.



కావూరిహిల్స్ రంగనాథస్వామి ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు



కమలాప్రసన్ననగర్ ఇస్కాన్ టెంపుల్‌లో వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో విశేష అలంకరణలో శ్రీనివాసుడు



ఎంఐజీ కాలనీ రామాలయంలో కృష్ణాష్టమి వేడుకల దృశ్యం

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గచ్చిబౌలి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని కావూరిహిల్స్ రంగనాథస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు దుష్టశిక్షణ, ధర్మపరిరక్షణకు అవతరించాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఐలేష్‌యాదవ్, సాయియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కమలాప్రసన్ననగర్‌లో..

హైదర్‌నగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్‌పల్లి కమలాప్రసన్ననగర్ కాలనీలోని ఇస్కాన్ టెంపుల్‌లో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మహాశ్రీరంగదాస్, భారతీమాతాజీ, అనీల్, ధీరజ్‌ప్రభూజీ తదితరులు పాల్గొన్నారు.

బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లో..

భెల్‌కాలనీ, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని పలు ఆలయాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి మూల విగ్రహానికి నిత్యపూజలు, అర్చనలతో పాటు విశేష అభిషేకాలు చేశారు. రుక్మిణీసత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి ఆలయంలో అట్టహాసంగా ప్రారంభమైన వేడుకల్లో భాగంగా శనివారం జన్మాష్టమి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిగ్రహానికి నదీజలాలతో విశేష అభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. గోవిందక్షేత్రంలో నిత్య ఆరాధన, సుదర్శన నారసింహ హోమం, మహాలక్ష్మీ హోమం, పూర్ణాహుతి నిత్యనివేదన జరిగాయి. సాయంత్రం సుగంధ పుష్పాలతో అలంకరించిన మండపంలో రుక్మిణీసత్యభామ సమేత మురళీకృష్ణ స్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి స్వామివారి దివ్యతిరు కల్యాణం కన్నుల పండువగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం గోకులాష్టమి సందర్భంగా 108 దివ్యసుగంధ ద్రవ్యాలతో శ్రీకృష్ణ పరమాత్మ మూలవిగ్రహానికి విశేష మహాపంచామృతాభిషేకం, యాగశాలలో సంతానవేణుగోపాల స్వామి హోమం, ఉట్టి సంబురం, వసంతోత్సవం, పల్లకీ సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.



శ్రీకృష్ణ వేషధారణలో ఆకట్టుకుంటున్న లింగంపల్లికి చెందిన చిన్నారి ఉద్భవి



చందానగర్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో స్వరూపానందేంద్ర సరస్వతికి తులాభారం

చందానగర్ లక్ష్మీగణపతి ఆలయంలో..

చందానగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చందానగర్‌లోని లక్ష్మీగణపతి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. ఉత్సవాల సందర్భంగా విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతికి తులాభారం నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ యూవీ రమణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

చిరు వ్యాపారులను ఇబ్బంది పెడితే ఊరుకోం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు



డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరుతున్న సాయికిరణ్ తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): చిరు వ్యాపారులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో శనివారం నాన్ వెజ్ మార్కెట్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిరు వ్యాపారులను హౌసింగ్‌బోర్డు అధికారులు ఇబ్బందులు పెడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వారిపై అధికారులు పెత్తనం చెలాయించడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ పెద్దలు చిరు వ్యాపారులను బతకనివ్వరా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చిరు వ్యాపారుల జోలికి వచ్చిన దాఖలాలు ఎప్పుడూ లేవని అన్నారు. అంతకు ముందు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావుతో కలిసి సందర్శించారు. శిథిలావస్థకు చేరిన ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణానికి ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు. ఇక స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ వెనకాల ఉన్న నాలాను సందర్శించి, పనుల్లో పురోగతి లేక పోవడంపై అసహనం వ్యక్తం చేశారు. వరద నీరు సాఫీగా వెళ్లేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

సమస్యలు పరిష్కరించాలి

బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని శనివారం దండు సాయికిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేశారు. రోడ్లపై డ్రైనేజీ నీరు నిల్వడంతో దుర్వాసన వెదజల్లుతోందని, అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారావు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.



సమస్యను పరిశీలిస్తున్న జిల్లా గణేష్‌నేత

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

హైదర్‌నగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పంచమికాలనీ హనుమాన్ నగర్ మధ్యలో డ్రైనేజీ పైపులైను పగిలి మురుగునీరు ఆల్విన్ కాలనీ ప్రధాన రహదారిపై ప్రవహిస్తుంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన ఆదేశాలతో గణేష్‌నేత శనివారం సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్యను డీజీఎం నాగప్రియ, ఏఈ ఝాన్సీకి వివరించి పరిష్కరించాలని కోరారు. ఈ ప్రాంతంలో కొత్త పైపులైను వేసి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు.

పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

● కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి కోరారు. బాలానగర్ డివిజన్ చరబండరాజూ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిత ఎన్‌జీవో సంస్థ వారు ఆర్వో ప్లాంట్‌ను బహూకరించారు. ఈ ప్లాంట్‌ను శనివారం సంస్థ ప్రతినిధులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. విద్యార్థులను ప్రభావంతులైన పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉన్నదని ఆయన సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం అరుణ్‌జ్యోతి, మహిత సంస్థ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు సుజాతగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



ఏసీపీ నరేశ్‌రెడ్డిని సన్మానించి పూలబొకే అందజేస్తున్న హెచ్ఏఎల్ కార్మిక సంఘం నాయకులు

ఏసీపీ నరేశ్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

బాలానగర్, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో అందజేసే పోలీస్ మెడల్‌ను దక్కించుకున్న బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్‌రెడ్డిని హెచ్ఏఎల్‌కు చెందిన కార్మిక నాయకులు, జర్నలిస్టు సంఘం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టు సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. హెచ్ఏఎల్ నాయకులు ఏసీపీని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు ఎర్ర యాకయ్య, నాగుల అంజిబాబు, నర్సింగ్‌రావు, రవికుమార్, ఐఎన్‌టీయూసీ కూకట్‌పల్లి అధ్యక్షుడు, కర్క నాగరాజు, హెచ్ఏడబ్ల్యూ యూనియన్ ఉపాధ్యక్షుడు కృష్ణ, జాయింట్ సెక్రెటరీలు వెంకటపతి, నాగార్జున, వెంకటేష్, అబ్దుల్ కుషూర్ తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి సీపీఐ మహాసభలు

గాజులరామారం, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామంలోని మహారాజ గార్డెన్‌లో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు సీపీఐ మహాసభలు నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వెయ్యి మంది వరకు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా హాజరవుతారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులు, మలిదశ ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్న వారు, జైలు శిక్ష అనుభవించిన వారు, కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటారని ఉమామహేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ప్రజల సమస్యలు, భవిష్యత్తులో పార్టీ నిర్మాణం, పార్టీ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సూచనలు, సలహాలు ఇస్తారన్నారు.

ఇరుకు రోడ్లతో ఇక్కట్లు

● శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోడ్లను విస్తరించని అధికారులు
● ఐటీ కారిడార్‌లో నిత్యం స్తంభిస్తున్న ట్రాఫిక్
● తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గచ్చిబౌలి, ఆగస్టు 16(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలోని ప్రధాన రహదారులను విస్తరించడంలో అధికారులు చొరవ చూపడం లేదు. ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని రోడ్లు విశాలంగా ఉన్నప్పటికీ అక్కడక్కడ ఇరుకుగా ఉండటంతో వాహనాలు సాఫీగా వెళ్లడం లేదు. దీంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. సక్రమంగా వెళ్లే వాహనాలు సైతం ఇరుకుగా ఉన్న ప్రాంతానికి రాగానే నెమ్మదించి ట్రాఫిక్ స్తంభిస్తుంది. దీంతో కాస్త దూరం వెళ్లడానికి అర గంట నుంచి గంట సమయం పడుతుంది. ఐటీ కారిడార్‌లో ఉద్యోగులు, ఇతర సిబ్బంది కలిపి సుమారు 10 లక్షల మంది వరకు పనిచేస్తుంటారు. వారిలో ఎక్కువ శాతం సొంత వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వారి వాహనాలు ఒకేసారి రోడ్ల మీదకు రావడంతో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి, లింగంపల్లి ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ స్తంభిస్తుంది. అయితే రోడ్లను విస్తరించాలని పలుమార్లు జీహెచ్‌ఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు ట్రాఫిక్ అధికారులు చెబుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి జాబితా తయారుచేసి జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులకు ఇచ్చామని, అయినా విస్తరణ పనులు ప్రారంభం కావడం లేదని ట్రాఫిక్ అధికారులు అంటున్నారు.



గచ్చిబౌలిలో స్తంభించిన ట్రాఫిక్(ఫైల్)

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

మసీద్‌బండ రోడ్డును వంద అడుగులకే పరిమితం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో పనులు ఆగిపోయాయి. ఇతర రోడ్ల విస్తరణ పనులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి. వాహనదారుల ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

- వెంకటరమణ, ప్రణాళికా విభాగం ఏసీపీ, శేరిలింగంపల్లి సర్కిల్

ఇరుకైన ప్రాంతాలివే..

బొటానికల్ గార్డెన్ చౌరస్తా నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండటంతో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. కొత్తగూడ నుంచి బొటానికల్ గార్డెన్ వరకు విశాలంగా ఉన్న రహదారి అంజయ్యనగర్ వద్దకు రాగానే ఇరుకుగా మారడంతో వాహన దారులకు ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. బెల్ చౌరస్తా నుంచి గచ్చిబౌలి పాత ముంబై రహదారిపై రోడ్డు విస్తరణ చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. నల్లగండ్ల వైపు నుంచి గుల్‌మొహర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. గుల్‌మొహర్ చౌరస్తా నుంచి ఆలిండ్ కంపెనీ వరకు రోడ్డు మలుపులు, ఇరుకుగా ఉండటంతో గంటల తరబడి వాహనాలు కదలడం లేదు. బొటానికల్ గార్డెన్ నుంచి శ్రీరాంనగర్, మసీద్‌బండలో రోడ్డు విస్తరణ 15ఏళ్లుగా కాగితాలకే పరిమితమైంది. హఫీజ్‌పేట నుంచి కొండాపూర్ రోడ్డులో సీఆర్ ఫౌండేషన్ వద్ద, ఆర్టీఏ ఆఫీస్ ముందు తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నియోజకవర్గంలోని రోడ్లను విస్తరించాలని వాహనదారులు కోరుతున్నారు.



కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాసాని వీరేశం తదితరులు

'కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలి'

నిజాంపేట ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నగర తొలి మేయర్, పిస్టోరియల్ హైదరాబాద్ గ్రంథ రచయిత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వమే నిర్వహించాలని జాతీయ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ-డీ కేటగిరీలో ఉన్న ముదిరాజ్ కులస్తులను ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ అసోసియేషన్ నూతన కమిటీ

నిజాంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట రాజీవ్‌గృహకల్ప మదర్ థెరిస్సా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పోచారం ప్రభాకర్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీగా మన్నెపల్లి నర్సింగరావు, అధ్యక్షుడి సలాది శివ, ఉపాధ్యక్షుడిగా ఎం. మూర్తి, జనరల్ సెక్రటరీలుగా వై. దాలినాయుడు, పితాని శ్రీనివాసరావు, కోశాధికారులు అద్దంకి శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా నాగభూషణం, పాల శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి. బుజ్జిలను ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడాది పాటు పని చేస్తుందని సభ్యులు తెలిపారు.

చింతల్‌లో 'సిగ్నల్స్'కు మరమ్మతులు



పని చేస్తున్న ట్రాఫిక్ సిగ్నల్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వద్ద గల పాదచారుల సిగ్నల్స్ పని చేయకపోవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఈనెల 15న 'అయోమయంలో పాదచారులు, వాహనదారులు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథ నానికి అధికారులు స్పందించారు. సిగ్నల్స్‌కు మరమ్మతులు చేయడం తో పాదచారులు, వాహనదారులు సాఫీగా రాకపోకలు సాగిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



దోమల మందును స్ప్రే చేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

దోమల నివారణకు చర్యలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్న నేపథ్యంలో 'విజృంభిస్తున్న డెంగీ' అనే శీర్షికన ఈనెల 16వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఎంటమాలజీ విభాగం అధికారులు స్పందించారు. శనివారం ఎంటమాలజీ ఏఈ ఉమారాణి ఆధ్వర్యంలో దత్తాత్రేయనగర్, వెంకటేశ్వరనగర్, భాగ్యలక్ష్మి కాలనీ, శ్రీకృష్ణనగర్‌ల్లో దోమల నివారణ మందులను స్ప్రే చేయించారు. దోమల నివారణ కోసం అధికారులు స్పందించేలా చేసిన ఆంధ్రజ్యోతికి ఆయా కాలనీల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



పాపయ్య యాదవ్‌నగర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, రాజేందర్‌రెడ్డి తదితరులు



సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



అన్నదాన కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులు



ఆల్విన్ కాలనీలో ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు



శ్రీకృష్ణుడి పవలింపు సేవలో భక్తురాలు

వైభవంగా శ్రీకృష్ణాష్టమి



బాచుపల్లిలో గోపిక వేషధారణలో చిన్నారి ప్రజ్ఞ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో శ్రీకృష్ణాష్టమి (శ్రీకృష్ణ జన్మాష్టమి) వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. పాపయ్యయాదవ్‌నగర్‌లో గోకుల యాదవ సంఘం, చెరుకుపల్లి కాలనీలో వంశీకృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బీఆర్ఎస్ యువజన విభాగం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు దూదిమెట్ల సోమేష్ యాదవ్, బీజేపీ నాయకులు చెరుకుపల్లి భరతసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్‌రెడ్డిలు హాజరై శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారుల సంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు.



కోలాటం ఆడుతూ శ్రీకృష్ణుడిని తీసుకు వస్తున్న భక్తులు



చిన్నవర్షానికే ఇళ్ల మధ్యలో పారుతున్న మురుగునీరు

మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపండి

జీడిమెట్ల, ఆగస్టు16 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ నివాసితులు వర్షం పడితే చాలు వణికిపోతున్నారు. ఇది లోతట్టు ప్రాంతం కావడంతో చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా ఇళ్లల్లోకి వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. చిన్నపాటి వర్షానికే డ్రైనేజీలు పొంగి మురుగు నీరంతా ఇళ్లలోకి వస్తోందని, దుర్వాసనతో అల్లాడిపోతున్నామని అంటున్నారు. అంతేకాక పాములు, జలగలు వరద నీటిలో కలిసి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఈ మురికి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.



. కైలాస్‌హిల్స్ ప్రధాన రోడ్డుపై పారుతున్న నీరు

చినుకు పడితే చిత్తడే!

గాజులరామారం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని కైలాస్‌హిల్స్, మహాదేవపురం వార్డు ఆఫీసు, రావినారాయణరెడ్డి నగర్, బాలయ్యనగర్‌లోని ప్రధాన, అంతర్గత రోడ్డులన్నీ వర్షానికి దెబ్బతినడంతో వాహనదారులు , పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అడుగు తీసి అడుగు వేయాలంటే బురద నీటిలోనే వెళ్లాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ఈ బురద నీటిలో జారి పడుతూ, గాయాలపాలవుతున్నారని పలు బస్తీల ప్రజలు చెప్తున్నారు. రోడ్లను బాగు చేయించాలని అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, ఫలితంగా వర్షం వచ్చిన ప్రతిసారీ ఇదే విధంగా ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డులకు మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.



రోడ్డు గుంతల్లో కాంక్రీట్ వేసి ఎక్స్‌కవేటర్‌తో చదును చేస్తున్న దృశ్యం

రోడ్డుపై గుంతల పూడ్చివేత

నిజాంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): వర్షాలకు బాచుపల్లి ఫ్లైఓవర్, గండిమైసమ్మనుంచి మియాపూర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డుపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ శనివారం టిప్పర్లతో కాంక్రీట్‌ను తీసుకొచ్చి రోడ్డుపై ఉన్న గుంతల్లో వేసి ఎక్స్‌కవేటర్‌తో చదును చేయించారు. ట్రాఫిక్ పోలీసుల కృషి వల్ల రోడ్డుపై సాఫీగా ప్రయాణించగలుగుతున్నామని వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

20 నుంచి సీపీఐ మహాసభలు

● జిల్లా కార్యదర్శి ఉమామహేష్

గాజులరామారం, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం గ్రామంలోని మహారాజ గార్డెన్‌లో ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు సీపీఐ మహాసభలు నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వెయ్యి మంది వరకు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా హాజరవుతారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న యోధులు, మలిదశ ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్న వారు, జైలు శిక్ష అనుభవించిన వారు, కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటారని ఉమామహేష్ పేర్కొన్నారు.

జగద్గిరిగుట్టలో అక్రమ నిర్మాణాల జోరు

● 40 గజాల స్థలంలో 5 అంతస్తుల భవనం ● పట్టించుకోని అధికారులు



రింగ్‌బస్తీలో 40 గజాల స్థలంలో నిర్మిస్తున్న ఐదు అంతస్తుల భవనం

జీడిమెట్ల,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ జగద్గిరిగుట్టలో అక్రమణ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. 40 గజాల స్థలంలో ఐదు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నా... అటు సర్కిల్, రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో నిర్మాణదారులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. జగద్గిరిగుట్టలోని రింగ్‌బస్తీ, దేవమ్మబస్తీ, అంజయ్యనగర్, కూన మహాలక్ష్మీనగర్, జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ సమీపంలో, భూదేవి హిల్స్, మైసమ్మనగర్ ప్రాంతాల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఈప్రాంతంలో ఎప్పటికప్పుడు పర్యటిస్తూ అక్రమ భవన నిర్మాణదారుల నుంచి అందిన కాడికి దండుకుని చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రింగ్‌బస్తీలో ఓ వ్యక్తి కేవలం 40 గజాల స్థలంలో 5 అంతస్తులు నిర్మిస్తున్నా... ఏ ఒక్క అధికారి కూడా చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదని స్థానికులు అంటున్నారు. అదే విధంగా పోలీస్‌స్టేషన్‌కు సమీపంలో కూడా బండరాళ్లపై నాలుగు అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చిరు వ్యాపారులను ఇబ్బంది పెడితే ఊరుకోం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): చిరు వ్యాపారులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్‌లో శనివారం నాన్ వెజ్ మార్కెట్‌ను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిరు వ్యాపారులను హౌసింగ్‌బోర్డు అధికారులు ఇబ్బందులు పెడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వారిపై అధికారులు పెత్తనం చెలాయించడం సరి కాదన్నారు. కాంగ్రెస్ పెద్దలు చిరు వ్యాపారులను బతకనివ్వరా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో చిరు వ్యాపారుల జోలికి వచ్చిన దాఖలాలు లేవ న్నారు. అంతకు ముందు కూకట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావుతో కలిసి సందర్శించారు. శిథిలావస్థకు చేరిన ఆరోగ్య కేంద్రం పునర్నిర్మాణానికి ప్రణాళికలు రచించాలని అధికారులను ఆదేశించారు.



సస్పెక్ట్ షీట్ ఉన్నవారికి కౌన్సెలింగ్ ఇస్తున్న డీఐ కనకయ్య

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: డీఐ

జీడిమెట్ల, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో సస్పెక్ట్ షీట్స్ ఉన్న వ్యక్తులకు పోలీసులు శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. వారిని పీఎస్‌కు పిలిపించిన డీఐ కనకయ్య షీట్స్ ఉన్నవారెవరైనా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారిపై సస్పెక్ట్ షీట్లు తొలగిస్తామని డీఐ అన్నారు.



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన కార్యాలయంలో శనివారం కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్, రాష్ట్ర ఓబీసీ సెల్ జాయింట్ కన్వీనర్ గడ్డమీది భరత్‌గౌడ్. - నిజాంపేట, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి):



సైప్‌లైన్ రోడ్డులో నిలిచిన నీటిలో వాహనదారుల అవస్థలు



ఉమామహేశ్వరకాలనీలో నిలిచిన నీరు



విరిగిన చెట్ల కొమ్మలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

భారీ వర్షం.. రోడ్లు జలమయం

- ఇళ్లలోకి చేరిన వరద నీరు
- పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- అవస్థలు పడ్డ జనం



హైటెన్షన్ రోడ్డులో వర్షానికి కుంగిన రోడ్డు, పడిపోయిన గోడ

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 16 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు అవస్థలు పడ్డారు. కొన్నిచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపోయి ఉదయం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

● రంగారెడ్డినగర్ డివిజన్ గురుమూర్తి నగర్‌లో ఓ కంపెనీ యాజమాన్యం నిర్వాకంతో వర్షం వచ్చినప్పుడల్లా వీధుల్లో నీరు నిలుస్తోంది.

జీడిమెట్ల డివిజన్‌లోని వెంకన్నహిల్స్‌లో అడుగులోతు వరదలు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పైప్‌లైన్ రోడ్డులోని దుర్గా విహార్ అపార్ట్‌మెంట్ ముందు ప్రధాన రహదారిలో వర్షం నీరు నిలిచి చెరువును తలపించడంతో శనివారం ఉదయం కూడా వాహనాల రాకపోకలు ఇబ్బందులు ఏర్పడ్డాయి.

● హైటెన్షన్ రోడ్డులో ఎస్వీజీ గ్రాండ్ హోటల్ సమీపంలో వాన నీటి ఉధృతికి రోడ్డు కుంగింది, ఒక గోడ పడిపోయింది. అదే విధంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఉమామహేశ్వర కాలనీలోని వీధుల్లోకి, కొన్ని ఇళ్లలోకి ఫాక్స్ సాగర్ నీరు చేరడంతో జనం ఇబ్బందులు పడ్డారు.

● కొంపల్లి సెంట్రల్ పార్కులో చెట్ల కొమ్మలు విరిగి తీగలపై పడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మున్సిపల్ సిబ్బంది చెట్ల కొమ్మలను తొలగించడంతో విద్యుత్ సిబ్బంది సరఫరాను పునరుద్ధరించారు. దూలపల్లి టీ జంక్షన్ సమీపంలోని ప్రధాన రహదారిలో భారీ వర్షానికి చెరువును తలపిస్తోంది. ఈ ప్రాంతంలో ఉన్న నాలాలు కబ్జాకు గురికావడంతోనే ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

● జయభేరి కాలనీలోని కొన్ని ప్రాంతాల్లో, చౌరస్తాల్లో వర్షం పడితే నీరు నిలిచి నడిచి కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు గల కారణాలను గుర్తించి, రోడ్లపై నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



ఉమామహేశ్వరకాలనీలో ఓ ఇంట్లోకి చేరిన వర్షం నీరు

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి



కసబ్‌లెంకా మృతదేహం

జీడిమెట్ల,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన కసబ్ లెంకా (23) కొంతకాలంగా గణేష్‌నగర్‌లో నివాసముంటూ, చింతల్ లెమన్ రిడ్జి హోటల్‌లో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 15వ తేదీ అర్ధరాత్రి పంద్రాగస్టు వేడుకలకుగాను హోటల్‌లో ఇనుపరాడ్డులపై పూలు కడుతున్నాడు. ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు మాత్రం హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే కసబ్ లెంకా మృతి చెందాడని, హోటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఏశారు. కేసు నమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

మరో ఘటనలో వాచ్‌మన్..



దుర్గాప్రసాద్ (ఫైల్)

నిజాంపేట,ఆగస్టు16(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో అపార్టుమెంట్ వాచ్‌మన్ మృతి చెందిన ఘటన బాచుపల్లి పోలీసుస్టేషన్ పరిధి లో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లా, పెంటపాడు మండలం, పడమర విప్పర్రు గ్రామానికి చెందిన తాళవలస దుర్గాప్రసాద్(29), భార్య మౌనిక, ఇద్దరు పిల్లలతో కలిసి జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చాడు. ప్రగతినగర్ పీకాక్ సర్కిల్ సమీపంలోని నీలిమ రెసిడెన్సీ వద్ద 13 ఏళ్లుగా దుర్గాప్రసాద్ వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. అపార్టుమెంట్ సెల్లార్‌లోకి వర్షపు నీరు రావడంతో బయటకు పంపేందుకు శనివారం ఉదయం 11.45 నిమిషాలకు దుర్గాప్రసాద్ మోటారు స్విచ్ ఆన్ చేస్తుండగా, విద్యుత్ షాక్‌కు గురై స్పృహ తప్పి కిందపడిపోయాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.